నల్లా బిల్లుల ఆన్‌లైన్ అస్తవ్యస్తం

• బిల్లుల పోస్టింగ్‌లో సమస్యలు • అన్‌లైన్‌లో బకాయి.. రికార్డుల్లో చెల్లింపు

కరీంనగర్ నగరపాలక సంస్థలో నల్లా బిల్లుల ఆన్‌లైన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఆఫ్‌లైన్‌లో బిల్లులు చెల్లించిన వారికి కూడా ఆన్‌లైన్‌లో మాత్రం బకాయి ఉన్నట్లుగానే చూపుతుంది. దీంతో కొత్త బిల్లులు చెల్లించేందుకు వచ్చే యజమానులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇంటి నంబర్, నల్లా నంబర్ చెప్పగానే నగరపాలక సిబ్బంది రెండు, మూడేళ్ల నల్లా బకాయిలు ఉన్నాయని చెప్పుతుండడంతో వారు అవాక్కవాల్సి వస్తున్నది.

కరీంనగర్ కార్పొరేషన్, జనవరి 2 : నగరపాలక సంస్థలో నల్లా కనెక్షన్లను ఆన్‌లైన్ చేయించాలని ప్రభుత్వం గతంలో నిర్ణయించి ఆ మేరకు పనులు చేపట్టింది. కాగా, దీంతో అప్పుడు ఉన్న సిబ్బందితో నగరపాలక సంస్థలో ఉన్న నల్లా కనెక్షన్ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేశారు. అయితే, ఈ సమయంలోనే పలు తప్పిదాలు జరిగినట్లుగా విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా ఒక ఇంటికి ఒకే నల్లా కనెక్షన్ ఉన్నా రెండు, మూడు నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇప్పుడు అవన్నీ నల్లా ఫీజుల బకాయిల కింద చూపుతున్నాయి. తమకు ఒకే నల్లా కనెక్షన్ ఉందని ఇంటి యజమానులు దరఖాస్తులు చేసుకున్నా నగరపాలక అధికారులు వాటిని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలాంటి వాటిని గుర్తించాలంటే చాలా ఇబ్బంది కరంగానే ఉంటుంది. ఏ ఇంటికి ఎన్ని నల్లా కనెక్షన్లు ఇచ్చారన్న విషయంలో నీటి నిర్వహణ సిబ్బంది వద్దే సమాచారం ఉండాలి. కాదంటే భూమి లోపల పైపులైను తవ్వి చూడడం తప్ప మరో మార్గం లేదు. ముఖ్యంగా ఆన్‌లైన్ ఎంట్రీ సమయంలోనే కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే సమస్యలు వస్తున్నాయన్న ఆరోపణలున్నాయి.

బిల్లులు ఎంట్రీల్లోనూ సమస్యలే..

నల్లా కనెక్షన్ ఆన్‌లైన్ చేయగా వాటి బిల్లుల బకాయి వివరాలను పూర్తి స్థాయిలో ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. ఆన్‌లైన్‌లో నల్లా కనెక్షన్లు 50 వేలకు పైగా ఉండగా, వీటికి సంబంధించి బిల్లుల ఎంట్రీలు 2021 సంవత్సరం వరకు మాత్రమే జరిగినట్లు తెలుస్తోంది. కాగా 2022, 23 సంవత్సరాలకు సంబంధించిన బిల్లుల వివరాలను ఆన్‌లైన్‌లో చేయాలంటే ప్రభుత్వ నిబంధనలు ఎక్కువగా ఉన్నాయి. దీనివల్లే ఈ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ నమోదుకు ముందుగా కంప్యూటర్ ఆపరేటర్ నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత అవే వివరాలను క్యాషియర్ (అకౌంట్ విభాగం) ఆన్‌లైన్‌లో పరిశీలించి ఒకే చేయాలి. అనంతరం దీనిని ఇంజినీరింగ్ విభాగంలోని నీటి నిర్వహణ అధికారులు ఓకే చేయాలి. తదనంతరం ఈ విభాగం పర్యవేక్షణ చేస్తున్న ఉన్నతాధికారి (కమిషనర్ స్థాయి) పరిశీలిస్తే వారి ఫోన్ నంబర్‌కు ఒక ఓటీపీ వస్తుంది. దానిని ఆ ఉన్నతాధికారి నమోదు చేస్తేనే అది ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. వేల సంఖ్యలో నల్లా కనెక్షన్లు ఉండగా.. సుమారు 2021 డిసెంబర్ నుంచి 2024 జనవరి వరకు ఈ నల్లా బిల్లుల వివరాలను నమోదు చేయాలి. ఇలా ఒక్కో నమోదుకు కమిషనర్ స్థాయి ఉన్నతాధికారి ఫోన్ నంబర్‌కు ఓటీపీ రావడం.. ఆన్‌లైన్‌లో నమోదు చేయడమనేది తీవ్ర సమస్యగా మారుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నిషేధాజ్ఞలు పాడిగింపు

సీపీ అభిషేక్ మొహంతి

రాంనగర్ జనవరి 2: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేధించామని సీపీ అభిషేక్ మొహంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డీజే సౌండ్ వినియోగం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు చెప్పారు. ఈ నెల 31 వరకు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పోలంపల్లిలో మహిళ ఆత్మహత్య

తిమ్మాపూర్, జనవరి 2 : మండలంలోని పోలంపల్లి గ్రామంలో ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం వరుకోలు గ్రామానికి చెందిన ముంజ పద్మ రెండో కూతురు బొంగాని రమ్య(25)కు పోలంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌తో ఆరేండ్ల కింద వివాహం జరిగింది. వారికి 14 నెలల కొడుకు ఉన్నాడు. జీవనం సవ్యంగా సాగుతున్న క్రమంలో రమ్య డిసెంబర్ 31న ఇంట్లోనే పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తుండగా.. గురువారం మధ్యాహ్నం మరణించింది. అయితే, తన అల్లుడు, కూతురు అన్యోన్యంగానే ఉండేవారని.. ఇటీవల పొలం పనులకు వెళ్లినప్పుడు కొందరు సూటిపోటి మాటలతో ఇబ్బంది పెట్టినట్టు రమ్య తల్లి పద్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నది. ఆత్మహత్యపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్‌ఎండీ ఎస్ఐ వివేక్ తెలిపారు.

పారితోషికం విడుదల చేయాలి

కలెక్టరేట్, జనవరి 2 : గతేడాది నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొన్న సిబ్బందికి వెంటనే పారితోషికం విడుదల చేయాలని జిల్లా ఉద్యోగుల సంఘం కార్యదర్శి టీ శ్రీరాములు డిమాండ్ చేశారు. సర్వే పూర్తై నెలన్నర దాటుతున్నా ఇప్పటికీ సిబ్బందికి రెమ్యూనరేషన్ అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. జిల్లా ఉద్యోగుల సంఘం త్రైమాసిక సమావేశం గురువారం నగరంలోని జ్యోతినగర్‌లో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, సర్వేకు ముందే ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, సిబ్బందికి పంపిణీ చేసేందుకు అనుమతించకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. రాత్రనకా, పగలనకా ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ఒప్పంద, తాత్కాలిక పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులంతా సర్వేలో పాల్గొని, సక్సెస్ చేశారని గుర్తు చేశారు. పలు రకాల ఆలోచనలతో ప్రభుత్వం రెమ్యూనరేషన్ విడుదలపై జాప్యం ప్రదర్శిస్తోందన్నారు. సమావేశంలో ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రామ్‌కు మార్, రాజ్‌మహ్మద్, ఎస్. మహిపాల్, సందవేని మహేశ్, చట్ల మల్లేశం, పైడి రామారావు, రాచకట్ల వినోద్, కాత వెంకటేశ్వర్‌రెడ్డి, రంగు రాములు పాల్గొన్నారు.

బొమ్మకల్‌లోని ప్రభుత్వ భూమి సర్వేనం 728ను పరిశీలిస్తున్న ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ రాజు, డీపీవో, తదితరులు

భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

ఆర్డీవో కే మహేశ్వర్

కరీంనగర్ రూరల్, జనవరి 2 : కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని ప్రభుత్వ భూములను సర్వే నంబర్లు వారీగా స్థలాలను సర్వే చేసి, హద్దులు ఏర్పాటు చేయాలని ఆర్డీవో కే మహేశ్వర్ అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణపై జాయింట్ సర్వే చేసేందుకు అధికారులు కమిటీ ఏర్పాటు చేశారు. ఆర్డీవో ఆధ్వర్యంలో డీపీవో, డీఎల్‌పీవో, జిల్లా ఇరిగేషన్ అధికారి, సర్వేల్యాండ్ అండ్ రికార్డ్స్ ఏడీ, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఇరిగేషన్, ఏఈ, మండల సర్వేయర్‌ను కమిటీ సభ్యులుగా నియమించారు. గురువారం ప్రభుత్వ భూముల్లో ఆర్డీవో అధ్వర్యంలో అధికారులు తనిఖీ చేశారు. 728 సర్వే నంబర్‌లో కబ్జాకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. డీపీవో రవీందర్, సర్వే ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ ఏడీ ప్రభాకర్, తహసీల్దార్ రాజు, ఆర్ఐ వాస్తవిక్, సర్వేయర్, ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి హిదాయితూల్లా పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి, జనవరి 2 : మండలంలోని రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల / కళాశాల (బాలురు)లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ కేసీ రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి స్టేజి-1 ప్రవేశ పరీక్ష కోసం అభ్యర్థులు ఇటీవల జారీ చేసిన 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటనలో ఇచ్చిన వెబ్‌సైట్ www.tgcet.cgg.gov.ఇన్ ద్వారా లాగిన్ అయి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేవారు 01.04.2014 నుంచి 31.03.2016 మధ్యలో జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని వచ్చే నెల 1వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

కోతుల భయం.. విద్యార్థికి గాయం

కమాన్ చౌరస్తా, జనవరి 2 : కోతులు దాడి చేస్తాయనే భయంతో ఓ విద్యార్థి మెట్లపై నుంచి పడి గాయాలపాలయ్యాడు. తెలిసిన సమాచారం మేరకు.. గురువారం కరీంనగర్ మంకమ్మతోట ధన్గర్‌వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తర్వాత విద్యార్థులు మొదటి అంతస్తులోని తరగతిగదులకు వెళ్తున్నారు. ఇదే సమయంలో ఒక్కసారిగా కోతులు దాడి చేయడంతో పరుగులు తీశారు. ఈ క్రమంలో ఎనిమిదో తరగతి విద్యార్థి చెవుల మద్ది రఘువర్ధన్ మొదటి మెట్లపై నుంచి జారి కింద పడిపోయాడు. కాలికి గాయం కావడంతో వెంటనే ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విషయం తెలిసిన వెంటనే స్థానిక 55వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ ప్రభుత్వ దవాఖానకు వెళ్లి, వైద్యులతో మాట్లాడి బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తర్వాత వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం బాలుడిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులకు పతకాలు

కొత్తపల్లి, జనవరి 2 : రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు అద్భుత ప్రతిభ చూపి పలు క్రీడల్లో 31 పతకాలు సాధించినట్లు డీవైఎస్‌వో వీ శ్రీనివాస్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2, 2025 వరకు జరిగిన పోటీల్లో ఈ పతకాలను సాధించారన్నారు. జూడో 4, యోగాలో 4, స్విమ్మింగ్‌లో 3, సైక్లింగ్ విభాగంలో 2, ఉషులో 2, జిమ్నాస్టిక్‌లో 1, పవర్ లిఫ్టింగ్‌లో 1, హ్యాండ్‌బాల్‌లో 1, అథ్లెటిక్స్‌లో 7, చెస్‌లో 0, రెజ్లింగ్‌లో 4 మొత్తంగా 31 పతకాలు సాధించారన్నారు. వీటిలో బంగారు 11, రజత 12, కాంస్య పతకాలు 8 ఉన్నాయి. పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ పమేల సత్పతి, ఇతర అధికారులు, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

8 మందిపై కేసు నమోదు

జమ్మికుంట, జనవరి2 : అదనపు వరకట్నపు కోసం వేధిస్తున్న 8 మందిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వీ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన శాలినికి కాజీపేటకు చెందిన స్వర్ణం హరినాథ్(సాఫ్ట్‌వేర్ ఉద్యోగి)తో 2023లో వివాహం జరిగింది. ఆ సమయంలో శాలిని తల్లిదండ్రులు, హరినాథ్‌కు రూ.5 లక్షలు, 30 తులాల బంగారం, కిలోన్నర వెండి ఇచ్చారు. ఇటీవల హరినాథ్, కుటుంబ సభ్యులు కలిసి అదనంగా మరో రూ.5 లక్షల అదనపు వరకట్నం తీసుకురావాలని శాలినిని వేధింపులకు గురి చేస్తున్నారు. కాగా, వేధింపులు తట్టుకోలేక శాలిని, భర్త హరినాథ్, అత్తమామ ఆగయ్య, పద్మ, ఆడపడుచు పోగు అన్నపూర్ణ, ఆడపడుచు భర్త శ్రీనివాస్, ఆడపడుచు కూతురు అంజలి, బావ స్వర్గం అమర్నాథ్, తోటి కోడలు సరితపై ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎనమిది మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

రేపు లఘు చిత్ర పోటీల అవార్డుల ప్రదానం

కమాన్‌చౌరస్తా, జనవరి 2 : కరీంనగర్ ఫిలిం సొసైటీ, తెలంగాణ లఘు చిత్రాల నిర్మాతల మండలి సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహించిన మానేటి లఘు చిత్ర పోటీలు 2024 అవార్డుల ప్రధానోత్సవాన్ని ఈ నెల 4న సాయంత్రం 5.00 గంటలకు ఫిలిం భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, ఫెస్టివల్ కోఆర్డినేటర్ కే లక్ష్మీగౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు డాక్టర్ జీ వెన్నెల హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి లఘు చిత్ర నిర్మాతలు, దర్శకులు, నటులు, కళాకారులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

MYTHRI THEATRES
విమల్ 70 ఎంఎం ఎ/సి – బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ - ఘట్‌కేసర్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	సాయిరామ్ - మల్కాజ్‌గిరి	విజేత ఎ/సి - బోరబండ	ఆరాధన ఎ/సి - తార్నాక
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	అలంకార్ - లంగర్‌హౌస్	రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్	సెవెన్‌హిల్స్ - ఖైరతాబాద్
శాంతి 70 - నారాయణగూడ	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 35 - కాటేదాన్
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి	సంపూర్ణ - వనస్థలిపురం	VLS శ్రీదేవి - చిలకలగూడ	సాయిపూజ - సూరారం
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి	రంగ ఎ/సి - జీడిమెట్ల	శ్రీరమణ 35 - అంబర్‌పేట్	గణేష్ ఎ/సి - శంషాబాద్
తాక్కూలి - ఇ.సి.ఐ.ఎల్	సర్తకి ఎ/సి - అల్వాల్	జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శివశక్తి ఎ/సి - కాప్రా	సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	ముకుంద్ ఎ/సి - మేడ్చల్	సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	సాయిరంగ - మియాపూర్	తారకరామ ఎ/సి - కాచిగూడ	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - చందానగర్	MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్	ASIAN శివగంగ ఎ/సి - గడ్డిన్నారం
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR PRISM మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	MOVIETIME ప్లైమాల్ - సనత్‌నగర్	ASIAN షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహా - మియాపూర్	MOVIETIME యస్ఎల్‌బి - గచ్చిబౌలి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	Cinepolis లూలూ మాల్ - కూకట్‌పల్లి	ASIAN పివీ స్క్వేర్ - ఉప్పల్	ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ	Cinepolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి	ASIAN పివీప్లానెట్ - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	INOX పత్వనెక్లిస్ మాల్ట్ - కవాడిగూడ	Cinepolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్	ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్	ASIAN విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	AMB ఎఎఎ - అమీర్‌పేట్	ASIAN పివీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ప్రెస్టేవ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	Cinepolis సుధ ఎ/సి - శాలిబండ	AMB ఎఎంబి - గచ్చిబౌలి	TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ	మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్	Cinepolis టీఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	GPR జిపిఆర్ - కూకట్‌పల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
		AMR ఎఎంఆర్ - మౌలాలి		జెపి ఎ/సి - చందానగర్

జెమిని ఎ/సి - వరంగల్	లలిత 70 ఎ/సి - ఇల్లందు	ఏషియన్ నటరాజ్ - సిరిసిల్ల	వెంకటేశ్వర - దేవరకొండ	యాదగిరి - గజ్వేల్
పివిఆర్ యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	తిరుమల ఎ/సి - సూర్యపేట్	మహేశ్వరి - జహీరాబాద్
రామ్/లక్ష్మణ్ కాంప్లెక్స్ - వరంగల్	మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస - వనపర్తి	వెంకటేశ్వర - మిర్యాలగూడ	మహేశ్వరి - సదాశివపేట్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	SVC ప్రతిమా - కరీంనగర్	పార్థసారథి - కల్వకుర్తి	విట్రాస్ ఎ/సి - మిర్యాలగూడ	కమల ఎ/సి - బైంసా
అశోక ఎ/సి - హన్మకొండ	శ్రీనివాస ఎ/సి - కరీంనగర్	మనోహర్ - నారాయణపేట్	ముజఫ ఎ/సి - చిట్యాల	శ్రీనివాస - మంచిర్యాల
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	ఏషియన్ ప్యారడైజ్ - కరీంనగర్	SVC వెంకటేశ్వర - గద్వాల	రామకృష్ణ ఎ/సి - నకిరేకల్	తిరుమల ఎ/సి - నిర్మల్
భవాని ఎ/సి- కాజీపేట్	శ్రీనివాస - గోదావరిఖని	పరమేశ్వర - షాద్‌నగర్	సాయిబాబా - హుజూర్‌నగర్	లక్ష్మీ ఎ/సి - కానాపూర్
కాకతీయ ఎ/సి - పరకాల	లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి	SVC పటరాజ్ - నల్గొండ	SVC దేవి - నిజామాబాద్	మహానంద - లక్ష్మెట్టిపేట్
SVC సూర్య - మహబూబాబాద్	పీతారామ - మణుగూర్	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట	పివిఆర్ వేణు - నిజామాబాద్	వెంకటరామ - సిర్పిపూర్‌కాగజ్‌నగర్
SVC కృష్ణ ఎ/సి - జనగాం	అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	మహేశ్వరి - కొత్తగూడెం
ఏషియన్ సాయిరామ్ - ఖమ్మం	అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట	శివపాయి ఎ/సి - ఐజా	వి.శాంతి ఎ/సి - కామారెడ్డి	రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటేశ్వర ఎ/సి - పాల్వంచ	పంచిత 70 ఎ/సి - పెద్దపల్లి	రంగ 70 ఎ/సి - కొదాడ	అలంకార్ ఎ/సి - సూర్యపేట్	సాయిదత్త ఎ/సి - మెదక్
శాంతి ఎ/సి - మధిర	VLS శ్రీరామ - జగిత్యాల	శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్	పివిఆర్ జెఆర్ - అర్మూర్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP
లక్ష్మి 70 ఎ/సి - కల్లూరు				



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.40,2.20,6.00,9.45
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.40,6.20,10.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి	పెన్నేషన్ ఎ/సి - ఖైరతాబాద్	సర్తకి 70 ఎ/సి - అల్వాల్
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్	తారకరామ - కాచిగూడ	పుష్ప 70 ఎ/సి - వనస్థలిపురం	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల	ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	వైజయంతి ఎ/సి - నాచారం	ASIAN లక్ష్మీకళ - మూసాపేట్
SVC గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	మల్లికార్జున - కూకట్‌పల్లి	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీరాములు - మూసాపేట్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్

వరంగల్ జిల్లా

రాధిక ఎ/సి - వరంగల్	పత్యభాస్కర్ - మణుగూర్	పటరాజ్ ఎ/సి - హుజూరాబాద్	MYTHRI మహోహర్ - నారాయణపేట్	ఆదిలాబాద్ జిల్లా
రామ్ 70 ఎ/సి - వరంగల్	సాయిబాలాజీ - సత్తుపల్లి	విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల	SVC రామకృష్ణ - షాద్‌నగర్	మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్
పివిఆర్ యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - దుమ్ముపేట్	మురళి డీలక్స్ - జమ్మికుంట	SVC వెంకటేశ్వర - గద్వాల్	వెంకటేశ్వర - మంచిర్యాల
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర	పంచిత ఎ/సి - పెద్దపల్లి	పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట	SVC జెమిని - మంచిర్యాల
అమృత ఎ/సి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట్	శివరామకృష్ణ - వేములవాడ	శ్రీమాధవ్ ఎ/సి - ఐజ	నారాయణ ఎ/సి - నిర్మల్
MYTHRI లక్ష్మి - మహబూబాబాద్	వెంకట్రామ ఎ/సి - తాల్లాడ	లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల	రవి ఎ/సి - నాగర్‌కర్నూల్	బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
SVC దేవి ఎ/సి - జనగాం	సాయిబాలాజీ - నేలకొండపల్లి	**నిజామాబాద్ జిల్లా**	సాయిరాం ఎ/సి- అచ్చంపేట్	వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
జయ డీలక్స్ - పరకాల	శ్రీదుర్గ ఎ/సి - బోనకల్	SVC విజయ - నిజామాబాద్	**నల్గొండ జిల్లా**	**మెదక్ జిల్లా**
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ	**కరీంనగర్ జిల్లా**	ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్	MYTHRI వెంకటేశ్వర - నల్గొండ	పివీమ్యాక్స్ 70 ఎ/సి - మెదక్
బాలాజీ ఎ/సి - ములుగు	MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్	పివిఆర్ వేణు - నిజామాబాద్	ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ	రుక్మిణి 70 ఎ/సి - సంగారెడ్డి
సూర్యకళామందిర్ - నెక్కొండ	SVC ప్రతిమా - కరీంనగర్	పివిఆర్ జెఆర్ ఎ/సి - ఆర్మూర్	ఏషియన్ శ్రీనివాస - కోదాడ	ఏషియన్ బాలాజీ - సిద్దిపేట్
ఖమ్మం జిల్లా	ముక్తా2శ్రీనివాస - కరీంనగర్	ప్రియ 70 ఎ/సి - కామారెడ్డి	నవ్య ఎ/సి - సూర్యాపేట్	మోహన్ ఎ/సి - జహీరాబాద్
MYTHRI కెఏయస్(అవిభక్త) - ఖమ్మం	ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్	మహేశ్వరి - బాన్సువాడ	ఏషియన్ తిరుమల - సూర్యాపేట్	జ్యోతి ఎ/సి - సదాశివపేట్
శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం	MYTHRI రాజేష్ - గోదావరిఖని	వెంకటేశ్వర ఎ/సి - బోధన్	వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్	**రంగారెడ్డి జిల్లా**
SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం	శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్	**మహబూబ్‌నగర్ జిల్లా**	వసుంధర ఎ/సి - భువనగిరి	SVC తిరుమల - తాండూర్
ఉదయ్ భాస్కర్ - భద్రాచలం	యస్ఆర్ సినిమాని - మంథాని	ఎవిడి ఎ/సి - మహబూబ్‌నగర్	శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్	పివీమ్యాక్స్ - వికారాబాద్
కళాంజలి ఎ/సి - ఇల్లందు	శ్రీనివాస ఎ/